INDIA NIPPON ELECTRICALS LTD.

Regd. Office : No.11 & 13, Pattulos Road, Chennai - 600 002.
Tel : 044-28460073. Website : www.indianippon.com E.mail : investors@inel.co.in CIN : L31901TN1984PLC011021

Extract of Audited Standalone and Consolidated Financial Results for the Year ended March 31, 2023

(Rs. In Lacs except earnings per share)

S.No.	Particulars	STANDALONE					CONSOLIDATED				
		Quarter Ended			Year Ended		Quarter Ended			Year Ended	
		31 - Mar - 2023	31 - Dec - 2022	31 - Mar - 2022	31 - Mar - 2023	31 - Mar - 2022	31 - Mar - 2023	31 - Dec - 2022	31 - Mar - 2022	31 - Mar - 2023	31 - Mar - 2022
		UNAUDITED			AUDITED		UNAUDITED			AUDITED	
1	Total Income from Operations (Net)	15,797	15,619	14,923	65,625	56,627	15,797	15,619	14,923	65,625	56,627
2	Net Profit / (loss) for the period before tax	817	1,474	1,292	7,006	5,155	1,604	1,486	2,325	6,042	6,154
3	Net Profit / (loss) for the period after Tax	634	1,344	889	5,787	4,026	1,421	1,356	1,921	4,823	5,025
4	Total Comprehensive Income / (loss) for the period (Comprising profit/(loss) for the period after tax and Other Comprehensive Income/(loss) after tax	3,580	1,323	2,556	8,766	5,755	4,367	1,335	3,588	7,802	6,754
5	Equity Share Capital	1,131	1,131	1,131	1,131	1,131	1,131	1,131	1,131	1,131	1,131
6	Other Equity	54,903 As on 31-Mar-2023					54,902 As on 31-Mar-2023				
7	Earnings Per Share (of ₹ 5 /- each)- Not annualised-(in Rs.)										
	Basic:	2.81	5.94	3.92	25.58	17.80	6.28	6.00	8.49	21.32	22.21
	Diluted:	2.81	5.94	3.92	25.58	17.80	6.28	6.00	8.49	21.32	22.21

The above is an extract of the detailed format of quarterly financial results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (LODR) Regulations, 2015. The full format of the quarterly financial results is available on the Stock Exchange Websites: www.bseindia.com/www.nseindia.com and on Company's website: www.indianippon.com

For and on behalf of Board of Directors
ARVIND BALAJI
MANAGING DIRECTOR
DIN: 00557711

Place : Chennai
Date : 26th May 2023

HB PORTFOLIO LIMITED

CIN : L67120HR1994PLC034148
Registered Office : Plot No. 31, Echelon Institutional Area, Sector 32, Gurugram - 122001, Haryana
Phone : + 91-124-4675500 **Fax** : + 91-124-4370985
E-mail : corporate@hbportfolio.com, **Website** : www.hbportfolio.com

STATEMENT OF AUDITED FINANCIAL RESULTS (STANDALONE AND CONSOLIDATED) FOR THE QUARTER AND FINANCIAL YEAR ENDED 31/03/2023

(Rs. In Lakhs)

S. No.	Particulars	Standalone			Consolidated		
		Quarter ended	Corresponding 3 months ended in the previous year	Year ended	Quarter ended	Corresponding 3 months ended in the previous year	Year ended
		31/03/2023	31/03/2022	31/03/2023	31/03/2023	31/03/2022	31/03/2023
		Audited	Audited	Audited	Audited	Audited	Audited
1.	Total Income from Operations (net)	170.27	85.06	1193.88	249.03	574.02	2306.10
2.	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional items)	19.23	16.44	274.09	(181.65)	259.61	354.86
3.	Net Profit / (Loss) for the period before tax (after Exceptional items)	19.23	16.44	274.09	(181.65)	259.61	354.86
4.	Net Profit / (Loss) for the period after tax (after Exceptional items)	(29.96)	19.49	223.04	(226.95)	264.80	305.71
5.	Total Comprehensive Income for the period [Comprising Profit/ (Loss) for the period (after tax) and other Comprehensive Income (after tax)]	(754.97)	107.75	(1248.09)	(1048.14)	359.14	(1217.40)
6.	Equity Share Capital	1076.42	1076.42	1076.42	1076.42	1076.42	1076.42
7.	Reserves (excluding Revaluation Reserve as shown in the Balance Sheet of previous year)	-	-	15009.48	-	-	18113.78
8.	Earnings Per Share (of Rs. 10/- each) (for continuing and discontinued operations)-						
	Basic:	(0.28)	0.18	2.07	(2.14)	2.46	2.73
	Diluted:	(0.28)	0.18	2.07	(2.14)	2.46	2.73

Notes:

(i) The above is an extract of the detailed format of the Quarter and Year ended Financial Results filed with the Stock Exchange under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarter and Year ended Financial Results is available on the website of Stock Exchange, BSE Limited, **www.bseindia.com** and Company's website, **www.hbportfolio.com**

(ii) The aforesaid results were placed before and reviewed by the Audit Committee at its meeting held on 26th May, 2023 and approved by the Board of Directors at its meeting held on the same date.

For HB Portfolio Limited
Sd/-
ANIL GOYAL
(Managing Director)
DIN: 00001938

Place : Gurugram
Date : 26/05/2023

PG ELECTROPLAST LIMITED

(CIN L32109DL2003PLC119416)
Regd. Office: DTJ209, DLF Tower B, Jasola, New Delhi-110025;
Tel-Fax: 011-41421439; Email: investors@pgel.in; Website: www.pgel.in

EXTRACTS OF AUDITED STANDALONE AND CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER AND YEAR ENDED MARCH 31, 2023

(Rs. In Lakhs)

Sl. No.	Particulars	STANDALONE			CONSOLIDATED		
		Quarter ended March 31, 2023	Year ended March 31, 2023	Year ended March 31, 2022	Quarter ended March 31, 2023	Year ended March 31, 2023	Year ended March 31, 2022
1	Total Income from Operations	29609.72	133114.65	103585.48	82,822.54	215,994.75	111,163.50
2	Net Profit for the period (before Tax, Exceptional items and/or Extraordinary items)	1044.05	5688.25	4347.67	4,885.31	9,754.32	4,811.15
3	Net Profit for the period before tax (after Exceptional items and/or Extraordinary items)	1044.05	5688.25	4356.35	4,885.31	9,754.32	4,904.21
4	Net Profit for the period after tax (after Exceptional items and/or Extraordinary items)	867.02	4419.99	3296.78	4,016.57	7,746.86	3,741.55
5	Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	873.70	4424.27	3360.80	4,018.21	7,743.82	3,788.65
6	Equity Share Capital of Face Value Rs.10/- each	2274.26	2274.26	2122.49	2274.26	2274.26	2122.49
7	Reserves (excluding revaluation reserves) as shown in the Audited Balance Sheet as on 31st March 2023			33577.6			37,318.52
8	Earnings Per Share (of Rs. 10/- each) Basic	3.73	20.42	15.93	18.22	35.78	18.08
9	Earnings Per Share (of Rs. 10/- each) Diluted	3.76	19.27	15.00	17.47	33.77	17.03

Note:-

The above is an extract of the detailed format of Quarterly Financial Results filed with the Stock Exchange(s) under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly Financial Results are available on the websites of the Stock Exchange(s) at www.bseindia.com & www.nseindia.com and the website of the Company at www.pgel.in.

For PG Electroplast Limited
Sd/-
Vikas Gupta
Managing Director-Operations

Place: Greater Noida, U.P.
Dated: 26th May, 2023



VISAKA INDUSTRIES LIMITED

CIN: L52520TG1981PLC003072
Regd. Office: Survey No. 315, Yelumala Village, R.C.Puram Mandal, Sangareddy Dist-502 032. T.S.
Corp. Office: VISAKA TOWERS, 1-8-303/69/3, S.P. Road, Secunderabad - 500 003. T.S.
E-mail id: investor.relations@visaka.in, website: www.visaka.co

NOTICE TO SHAREHOLDERS UNDER SECTION 124(6) OF THE COMPANIES ACT, 2013 FOR TRANSFER OF SHARES TO IEPF AUTHORITY

Members of the Company are hereby informed that in terms of provisions of Section 124(6) of the Companies Act, 2013, all shares in respect of which dividends have remained unclaimed / unpaid for seven consecutive years or more, are required to be transferred by the Company to the Investor Education and Protection Fund (IEPF) setup by the Government of India.

Therefore, in terms of the provisions of IEPF Authority (Accounting, Audit, Transfer and Refund) Rules, 2016, as amended (IEPF Rules) Members in respect of whom dividends have remained unclaimed / unpaid for seven consecutive years from 2015-16 (Final) onwards, through this notice are being provided an opportunity to claim such unpaid / unclaimed dividends, by sending a letter under their signature together with self-attested copy of PAN Card, so as to reach at the office of our Registrar and Transfer Agent (RTA) M/s. Kfin technologies Ltd., Selenium Tower B, Plot No 31 & 32, Gachibowli, Financial District, Nanakramguda, Serilingampally, Hyderabad – 500 032, Tel:040-67162222, email:einward.ris@kfinteck.com.

The details of such members that would be required to be transferred to the IEPF Authority is being made available on Company's website https://www.visaka.co/investors In the event a valid claim is not received by the Company by September 01st , 2023, the Company shall take suitable steps to transfer such shares in accordance with the provisions mentioned in the said IEPF Rules.

Shared held in physical form - new share certificate(s) will be issued and transferred in favour of IEPF on completion of necessary formalities. Hence, the original share certificate(s) which stand registered in your name will be deemed cancelled and non-negotiable.

Shares held in demat form - the Company shall inform the depository by way of corporate action for transfer of shares lying in your demat account in favour of IEPF.

Once the shares are transferred to the IEPF Authority by the Company, such shares may be claimed by the concerned Members only from the IEPF Authority by following the procedure prescribed under the aforesaid IEPF Rules, as in force on the date of the claim.

The shareholders may note that in the event of transfer of shares and the unclaimed dividend to IEPF, concerned shareholders(s) are entitled to claim the same from IEPF by submitting an online application in the prescribed form IEPF-5 available on the website www.iepf.gov.in and sending a physical copy of the same, duly signed to the Company at its registered office along with requisite documents enumerated in form IEPF-5.

Individual letters in this regard had been/ are being sent to concerned members at their last known address registered / available with the Registrar & Transfer Agent (RTA) of the Company.

Members may further take note that all unclaimed / unpaid dividends upto the year 2015-16 (Interim) has already been transferred by the Company to the IEPF within the stipulated statutory time. All Members are advised to stake their claim immediately for such unclaimed/unpaid dividends.

A Member having any query on this matter may contact the Company Secretary (mail id: investor.relations@visaka.in) or RTA (M/s. Kfin Technologies Ltd.), latest by September 01st, 2023 by sending letter/mail.

For **VISAKA INDUSTRIES LIMITED**
RAMAKANTH KUNAPULI
Assistant Vice President & Company Secretary

Date : 26-05-2023
Place : Secunderabad

EXTRACT OF THE AUDITED STANDALONE AND CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER AND YEAR ENDED 31st MARCH, 2023

(₹ in Lakhs)

Sl. No.	Particulars	STANDALONE					CONSOLIDATED				
		QUARTER ENDED			YEAR ENDED		QUARTER ENDED			YEAR ENDED	
		31-Mar-23	31-Dec-22	31-Mar-22	31-Mar-23	31-Mar-22	31-Mar-23	31-Dec-22	31-Mar-22	31-Mar-23	31-Mar-22
		(Audited)	(Unaudited)	(Audited)	(Audited)	(Audited)	(Audited)	(Unaudited)	(Audited)	(Audited)	(Audited)
1	Revenue from operations	86,614.86	83,061.85	80,604.74	3,28,375.96	2,87,039.90	88,009.89	84,217.85	81,780.20	3,33,014.03	2,91,277.96
2	Other Income	4,927.44	2,572.65	4,770.66	16,911.69	13,673.19	4,486.26	2,640.25	4,299.47	16,435.52	12,993.95
3	Total Income	91,542.30	85,634.50	85,375.40	3,45,287.65	3,00,713.09	92,496.15	86,858.10	86,079.67	3,49,449.55	3,04,271.91
4	Net Profit for the period (before tax, Exceptional and/or Extraordinary items)	20,492.63	6,524.17	15,034.46	44,003.87	44,784.32	20,428.11	6,900.61	14,695.10	44,551.42	44,946.48
5	Net Profit for the period before tax (after Exceptional and/or Extraordinary items)	20,492.63	6,524.17	15,034.46	44,003.87	44,784.32	20,428.11	6,900.61	14,695.10	44,551.42	44,946.48
6	Net Profit for the period after tax (after Exceptional and/or Extraordinary items)	15,872.49	4,778.24	12,628.61	34,215.18	34,440.66	15,688.48	5,057.93	12,229.96	34,423.46	34,288.94
7	Share of Profit/(Loss) in Joint Venture Entities/Associates	-	-	-	-	-	3,329.40	(3,446.40)	(4,316.86)	203.20	(20,336.97)
8	Profit for the period	15,872.49	4,778.24	12,628.61	34,215.18	34,440.66	19,017.88	1,611.53	7,913.10	34,626.66	13,951.97
9	Total comprehensive income for the period [Comprising Profit/(Loss) for the period (after tax) and Other Comprehensive income (after tax)]	16,897.53	4,627.12	15,339.20	34,922.66	37,016.90	20,058.02	1,458.91	10,645.15	35,344.89	16,553.60
10	Paid-up equity share capital (Face Value of ₹ 5/-)	28,102.13	28,102.13	28,102.13	28,102.13	28,102.13	28,102.13	28,102.13	28,102.13	28,102.13	28,102.13
11	Other Equity				1,82,463.92	1,64,402.53				1,68,049.76	1,48,901.95
12	Earning Per Share (EPS) (₹ per share of ₹ 5/- each)										
	i) Basic & diluted EPS before Extraordinary items in ₹	2.83	0.85	2.25	6.09	6.13	3.38	0.29	1.41	6.16	2.48
	ii) Basic & diluted EPS after Extraordinary items in ₹	2.83	0.85	2.25	6.09	6.13	3.38	0.29	1.41	6.16	2.48

NOTES:

1) The above results have been reviewed by the Audit Committee and approved by the Board of Directors at their respective meeting held on 26th May, 2023.
2) The Audited Accounts are subject to review by the Comptroller and Auditor General of India under section 143(6) of the Companies Act, 2013.
3) These financial results have been prepared in accordance with Indian Accounting Standards (Ind AS) as prescribed under section 133 of the Companies Act, 2013 read with Rule 3 of the Companies (Indian Accounting Standards) Rules, 2015 and relevant amendment rules thereafter.
4) The Board of Directors have recommended a final dividend of ₹ 1.00 per share (Face value ₹ 5.00 per share) in addition to interim dividend of ₹ 2.00 per share (Face Value ₹ 5.00 per Share) paid during the year. The final dividend is subject to approval of shareholders in the Annual General Meeting.
5) Previous period figures have been regrouped/reclassified wherever necessary to make them comparable to the figures of the current periods.
6) The above is an extract of the detailed format of Quarterly Financial Results filed with the Stock Exchanges under Regulations 33 of the SEBI (Listing and Other Disclosures Requirements) Regulations, 2015. The full format of the Financial Results is available on the Stock Exchange Websites: www.bseindia.com and www.nseindia.com. The same is also available on the Company Website: www.engineersindia.com.

By Order of the Board
For **Engineers India Limited**
Sd/-
(Sanjay Jindal)
Director (Finance)
DIN: 09223617

Place : New Delhi
Dated : 26th May, 2023

ENGINEERS INDIA LIMITED
(A Govt. of India Undertaking)
Delivering Excellence through People

Regd. Office: Engineers India Bhavan, 1, Bhikaiji Cama Place, New Delhi-110066
Tel.: 011- 26762121 | **E-mail:** eil.mktg@eil.co.in
Website: www.engineersindia.com | **CIN:** L74899DL1965GOI004352

Follow us :
/EngineersIND @EngineersIND
/company/engineers-india-limited

కాంగ్రెస్‌కు 40 స్థానాల్లో
అభ్యర్థులే లేరు
మూడోసారి మాదే అధికారం: హరీశ్‌రావు

- హిమాచల్ సీఎం వాస్తవాలు తెలియకుండా మాట్లాడారు
- జానారెడ్డి, ఉత్తమ్, వెంకట్‌రెడ్డి నల్గొండ జిల్లాకు ఏం చేశారు?
- మిర్యాలగూడ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి

నల్గొండ, వెలుగు : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి 40 స్థానాల్లో అభ్యర్థులే లేరని మంత్రి హరీశ్‌రావు అన్నారు. పోటీ చేసేందుకు క్యాండిడేట్లు లేకున్నా అధికారంలోకి వస్తామని ఆ పార్టీ లీడర్లు పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చేది ముమ్మాటికీ బీఆర్ఎస్సేనని ఆయన అన్నారు. శుక్రవారం మిర్యాలగూడలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో హరీశ్ పాల్గొని మాట్లాడారు. అంతకుముందు మంత్రి జగదీశ్ రెడ్డితో కలిసి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. తెలంగాణలో నిరుద్యోగాన్ని పెంచి పోషించిందే కాంగ్రెస్ అని ఆరోపించారు. హిమాచల్‌ప్రదేశ్ సీఎం వాస్తవాలు తెలియకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని, ఆ రాష్ట్రం నుంచి ఎంతో మంది బతుకుదెరువు కోసం తెలంగాణకు వలస వచ్చారన్నారు. 'నువ్వు మాకు నీతులు చెప్పకు.. ఇక్కడ నేర్చుకుని వెళ్లాలి' అని మండిపడ్డారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుబంధు రద్దు!

ఏండ్ల తరబడి పదవుల్లో ఉన్న జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి కోసం ఏం చేశారని హరీశ్ రావు ప్రశ్నించారు. కనీసం బత్తాయి, నిమ్మ మార్కెట్లు ఏర్పాటు చేయలేకపోయారని, ఒక్క మెడికల్ కాలేజీనైనా సాధించలేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నల్గొండ, నకిరేకల్‌లో బత్తాయి, నిమ్మ మార్కెట్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో పదేండ్ల కాంగ్రెస్ పాలనలో 24వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తే అందులో తెలంగాణకు కేవలం 6వేల ఉద్యోగాలు మాత్రమే దక్కాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుబంధు, రైతుబీమా రద్దు అవుతాయన్నారు. కేసీఆర్ పాలన గురించి ప్రతిపక్ష పార్టీలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నాయని హరీశ్ రావు విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధిపై విషం చిమ్ముతున్న ప్రతిపక్షాలకు అభివృద్ధి అస్త్రంతోనే బీఆర్ఎస్ కార్యకర్తలు బుద్ధి చెప్పాలన్నారు.

ముసలి సింహాలు గాండ్రిస్తున్నయ్ : జగదీశ్‌రెడ్డి

"కాంగ్రెస్ పాలనలో తమ కుర్చీలను కాపాడుకునేందుకే పరిమితమైన ముసలి సింహాలు ఇప్పుడు కూర్చొని గాండ్రిస్తున్నాయి"అని మంత్రి జగదీశ్ రెడ్డి విరుచుకుపడ్డారు. కేసీఆర్ పుణ్యాన పీసీసీ, తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవులు అనుభవిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని 12 స్థానాల్లో గెలిచి నల్గొండను కేసీఆర్ ఖిల్లాగా మారుస్తామని చెప్పారు. దామచర్లలో యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు కంప్లీట్ అయితే మిర్యాలగూడ ఎంతో అభివృద్ధి చెందుతుందని, దామచర్ల ప్రాంతం కూడా మున్సిపాలిటీలో కలిసి కార్పొరేషన్ స్థాయికి ఎదుగుతుందన్నారు. మిర్యాలగూడను వీలైతే కొత్త జిల్లాగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే భాస్కర్‌రావు కోరారు.

కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతున్న బండి సంజయ్

రాష్ట్రంలోనూ
లిక్కర్ స్కామ్
చీప్ లిక్కర్‌కు ఖరీదైన లేబుల్స్ వేసి అమ్ముతున్నరు: సంజయ్

కరీంనగర్, వెలుగు:

తెలంగాణలోనూ లిక్కర్ స్కామ్ జరిగిందని, ఇందులో కూడా కేసీఆర్ కుటుంబం ఉందేమోననే అనుమానాలు వస్తున్నాయని బీజేపీ స్టేట్ చీఫ్ బండి సంజయ్ ఆరోపించారు. రాష్ట్రంలో చీప్ లిక్కర్‌కు ఖరీదైన లేబుల్స్ వేసి అమ్ముతున్నారని చెప్పారు. ఢిల్లీ, పంజాబ్‌లో లిక్కర్ స్కామ్‌లు చేసినవారు తెలంగాణలో చేయలేరా? అని అన్నారు. కరీంనగర్ లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన తర్వాత సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవిత తప్పు చేస్తే శిక్ష తప్పదని స్పష్టం చేశారు. లిక్కర్ స్కామ్‌లో కవిత ఉందని సీఎం కేసీఆర్, కేటీఆర్ కు కూడా తెలుసని, అందుకే వాళ్లు మాట్లాడటం లేదన్నారు.

ఏం సాధించారని ఉత్సవాలు?

కేసీఆర్ ప్రభుత్వం ఏం సాధించిందని దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని సంజయ్ ప్రశ్నించారు. కేసీఆర్ అవినీతిపైకి ప్రజల దృష్టి వెళ్లకుండా ఉండేందుకు ఎన్నికల ఏడాదిలో కొత్త గిమ్మిక్కులకు తెరదీశాడని ఆరోపించారు. ''డబుల్ బెడ్రూం ఇండ్లు ఎందుకు కట్టివ్వలేదు? ఉద్యోగాలను ఎందుకు భర్తీ చేయడం లేదు? రైతులకు పంట నష్టపరిహారం ఎందుకు ఇవ్వడం లేదు?.. సింగరేణి, విద్యుత్ డిస్కంల పరిస్థితి ఎందుకు దిగజారింది'' అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఏ వర్గం సంతోషంగా ఉందని దశాబ్ది ఉత్సవాలు చేసుకుంటున్నరో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు.

ప్రతిపక్షాలకు రాష్ట్రపతి పేరెత్తే అర్హత లేదు

రాష్ట్రపతితో పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించాలంటూ కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు చేస్తున్న వ్యాఖ్యలను సంజయ్ కొట్టిపారేశారు. ఒక ఆదివాసీ మహిళను రాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెడితే అందరూ ఒక్కటై ఓడించాలని చూసినోళ్లంతా ఈ రోజు రాష్ట్రపతితో ఎందుకు ప్రారంభోత్సవం చేయించడం లేదని అడుగుతున్నారని, అసలు వాళ్లకు ఆమె పేరెత్తే అర్హత కూడా లేదన్నారు.

డిపాజిట్లు రాని కాంగ్రెస్ పవర్‌లోకి వస్తదా?

కర్నాటక ఎన్నికలకు, తెలంగాణకు సంబంధం ఏమిటని సంజయ్ ప్రశ్నించారు. 2018 ఎన్నికల్లో రాష్ట్రంలో ఒక్క సీటుకే పరిమితమైన బీజేపీ 2019 పార్లమెంట్ ఎన్నికల్లో నాలుగు ఎంపీ సీట్లు గెలిచిందని, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 48 స్థానాలు గెలిచామన్నారు. హుజూరాబాద్, దుబ్బాక ఎన్నికల్లో బీజేపీ గెలిచిందని, మొన్న జరిగిన టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ బీజేపీ గెలిచిందన్నారు. ఇట్లా ప్రతి ఎన్నికల్లో గెలుస్తూ బీజేపీ ఓటు బ్యాంకును పెంచుకుందన్నారు. డిపాజిట్లు కూడా రాని కాంగ్రెస్ ఏ విధంగా అధికారంలో వస్తుందని ప్రశ్నించారు. కావాలనే ఒక సెక్షన్ మీడియాలో బీజేపీని ఇబ్బంది పెట్టేలా రాస్తున్నారని ఆరోపించారు. తనకు ఈటల, రాజగోపాల్ రెడ్డికి మధ్య గ్యాప్ ఉందనేది మీడియా సృష్టేనని చెప్పారు. బండి సంజయ్ కు కోట్లు ముట్టాయని గోనె ప్రకాశ్ రావు ఆధారాల్లేకుండా ఆరోపించడం కరెక్ట్ కాదని, నిజంగా తాను గ్రానైట్ వాళ్ల దగ్గర డబ్బులు తీసుకుంటే ఆధారాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. తాను అమ్మవారిమీద ప్రమాణం చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

- ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవిత తప్పు చేస్తే శిక్ష తప్పదు
- బీఆర్ఎస్‌కు అసలైన ప్రత్యామ్నాయం బీజేపీనే

కేసీఆర్ బంకింగ్ మాస్టర్

సీఎం కేసీఆర్ బంకింగ్ మాస్టర్ అంటూ సంజయ్ శుక్రవారం ట్విట్టర్ వేదికగా సెటైర్లు వేశారు. "నీతి ఆయోగ్ సమావేశానికి రాడు.. ప్రధాని కార్యక్రమానికి వెళ్లడు.. రాష్ట్రపతి ఇచ్చే డిన్నర్‌కు పోడు.. రాజ్ భవన్ లో రిపబ్లిక్ సెలబ్రేషన్స్‌కు వెళ్లడు.. సదరన్ జోన్ కౌన్సిల్ మీటింగ్స్‌కు హాజరుకాడు.. ప్రజలను కలవడు.. పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవానికైనా వెళ్తాడా.." అని ప్రశ్నించారు. ఇలాంటి చర్యలతో సమాఖ్య స్ఫూర్తిని కేసీఆర్ ప్రతిసారి దిగజార్చుతున్నాడు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పదే పదే అవమానిస్తున్నారంటూ ట్విట్టర్ లో విమర్శించారు.

ఇయ్యాల ఖమ్మంలో బీజేపీ నిరుద్యోగ మార్చ్

ఖమ్మంలో శనివారం సాయంత్రం బీజేపీ ఆధ్వర్యంలో నిరుద్యోగ మార్చ్ జరగనుంది. దీనికి చీఫ్ గెస్ట్‌గా సంజయ్ హాజరుకానున్నారు. సాయం త్రం 4 గంటలకు అంబేద్కర్ విగ్రహం నుంచి మయూరి సెంటర్ వరకు ఈ నిరుద్యోగ మార్చ్ కొనసాగనుంది. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ ఘట నపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, కేటీఆర్‌ను బర్తరఫ్ చేయటంతో పాటు ప్రతి నిరుద్యోగికి లక్ష రూపాయల ఆర్థిక సాయం చేయాలనే ప్రధాన డిమాండ్ తో బీజేపీ ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో నిరుద్యోగ మార్చ్‌లు నిర్వహిస్తున్నది.

క్విక్ బైట్స్

నిరంకుశ పాలకులను
గద్దె దించుదాం
- రాజకీయాల్లో మార్పు తెద్దాం: కోదండరాం

ముషీరాబాద్, వెలుగు: రాష్ట్రంలో నిరంకుశ పాలకులను గద్దె దించి ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుదామని టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోదండరాం కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టీజేఎస్ కీలకంగా మారునున్నదని రాజకీయాల్లో మార్పు తెద్దామని వెల్లడించారు. శుక్రవారం రాంనగర్‌లో నిర్వహించిన హైదరాబాద్ టీజేఎస్ ప్లీనరీలో ఆయన మాట్లాడారు. సిటీలో పేద వర్గ ప్రజలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కలగా మారిందని, అర్హులకు వాటిని వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ టీజేఎస్ అధ్యక్షుడిగా ఎం.నరసయ్య రెండోసారి ఎన్నికైనట్లు కోదండరాం ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా బట్టల రామచందర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మహమ్మద్‌తోపాటు 12 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

చెప్పేది బారాణ..
ఇచ్చేది చారాణ
- సీఎం కేసీఆర్‌పై షర్మిల ఫైర్

హైదరాబాద్, వెలుగు : "ఎన్నికలు దగ్గరపడుతున్నయ్ అంటే చాలు ఓట్ల కోసం కేసీఆర్ కొత్త, పాత స్కీమ్స్‌కు తెరలేపుతాడు. చెప్పేది బారాణ అయితే, ఇచ్చేది చారాణ మందం కూడా ఉండదు"అని వైఎస్సార్‌టీపీ చీఫ్ షర్మిల విమర్శించారు. మళ్లీ తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకు కేసీఆర్ సిద్ధం అవుతున్నారని శుక్రవారం ట్విట్టర్‌లో మండిపడ్డారు. ''ఇప్పటిదాకా కుంభకర్ణుడి లెక్క కేసీఆర్ నిద్రపోయిండు. ఎన్నికలు వస్తున్నాయని లేచిండు. ఇండ్లకు పైసలిస్తడట.. పోడు పట్టాలిస్తడట.. బీసీలకు ఆర్థికసాయం చేస్తడట. డబుల్ బెడ్రూం ఇండ్ల కోసం 13 లక్షల అప్లికేషన్లు వస్తే.. 30వేలు కూడా ఇయ్యలే. ఇప్పుడేమో ఒక్కొని యోజకవర్గంలో 3వేల మందికి మూడు లక్షల చొప్పున ఇస్తడట. ఎన్నికలున్నప్పుడే ప్రజలు గుర్తుకొస్తరు"అని ఫైర్ అయ్యారు.

కేంద్ర మీటింగ్‌లకు ఎందుకు పోతలే

- కేసీఆర్‌ను ప్రశ్నించిన కిషన్‌రెడ్డి

హైదరాబాద్/సికింద్రాబాద్/ముషీరాబాద్, వెలుగు : రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు, సంక్షేమాన్ని బీఆర్ఎస్ సర్కార్ పట్టించుకోవడం లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. శుక్రవారం హైదరాబాద్ విద్యానగర్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టే ఏ ప్రోగ్రామ్‌కు సీఎం హోదాలో కేసీఆర్ ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. ప్రముఖుల జయంతి, వర్ధంతి ప్రోగ్రామ్‌లకు వెళ్లే తీరిక ఉండదని, కానీ మహారాష్ట్రకు వెళ్లి రాజకీయాలు చేసే తీరిక మాత్రం కేసీఆర్‌కు ఉంటుందన్నారు. శనివారం ఢిల్లీలో జరగనున్న నీతి ఆయోగ్ మీటింగ్‌కు కూడా వెళ్లరని తెల్సిందని చెప్పారు. కేంద్రంతో ఇలాంటి ఘర్షణాత్మక వైఖరితో తెలంగాణకే నష్టమన్నారు.

యోగా మహోత్సవాన్ని సక్సెస్ చేద్దాం

అంతర్జాతీయ యోగా డేకు ప్రజలను సిద్ధం చేసేందుకు పరేడ్ గ్రౌండ్‌లో శనివారం ఉదయం నిర్వహిస్తున్న యోగా మహోత్సవ్‌లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. జూన్ 21న యోగా డేకు సిద్ధం చేయడం కోసం యోగా మహోత్సవ్ నిర్వహిస్తున్నామన్నారు. మోడీ ఆదేశాలతో హైదరాబాద్‌కు ఈ చాన్స్ వచ్చిందని, యోగా మహోత్సవ్ కౌంట్ డౌన్ సక్సెస్ చేయాలని కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ అన్నారు.

కిషన్ రెడ్డితో ఈటల భేటీ

కిషన్ రెడ్డితో బీజేపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ శుక్రవారం హైదరాబాద్‌లో భేటీ అయ్యారు. గురువారం మాజీ ఎంపీ పొంగులేటి, మాజీ మంత్రి జూపల్లితో సమావేశమైన ఈటల.. మరుసటి రోజే కిషన్ రెడ్డితో భేటీ కావడం చర్చకు దారితీసింది.

కేంద్రమంత్రిని కలిసిన ఆర్ కృష్ణయ్య టీమ్

విద్యానగర్‌లోని ఏటీఐ ఇన్‌స్టిట్యూట్‌లో శుక్రవారం కిషన్ రెడ్డిని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు కృష్ణయ్య నేతృత్వంలో బీసీ బృందం కలిసింది. బీసీలకు విద్య, ఉద్యోగ రంగాల్లో సమాన వాటా ఇవ్వాలని కోరారు.

రాష్ట్రాన్ని కేసీఆర్ ఫెయిల్ చేసిండు

- ఆంధ్రోళ్లకు దోచి పెడ్తున్నడు: మధు యాష్కీ

హైదరాబాద్, వెలుగు: తెలంగాణను కేసీఆర్ ఫెయిల్ చేశారని కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ అన్నారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని 20 రోజుల పాటు ఊరూరా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. శుక్రవారం గాంధీభవన్‌లో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్ రావ్ ఠాక్రే, పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పొలిటికల్ అడ్వైజరీ కమిటీ (పీఏసీ) సమావేశం నిర్వహించారు. మీటింగ్ తర్వాత ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, పార్టీ నేతలు సంపత్ కుమార్, నదీమ్ జావెద్‌లతో కలిసి మధుయాష్కీ మీడియాతో మాట్లాడారు. ఆంధ్రోళ్లు దోచుకుంటున్నారంటూ ఉద్యమ టైంలో చెప్పిన కేసీఆర్.. ఇప్పుడు అదే ఆంధ్రోళ్లకు దోచిపెడ్తున్నారని ఆరోపించారు. దళితులకు కేసీఆర్ చేసిన మోసాన్నీ ప్రజలకు వివరిస్తామన్నారు. త్వరలోనే బీసీ గర్జనను నిర్వహిస్తామని, ఆ ప్రోగ్రామ్‌కు సిద్ధరామయ్య, శివకుమార్‌ను పిలుస్తామన్నారు.

పార్లమెంట్ ఓపెనింగ్‌కు పోవట్లే: ఉత్తమ్

రాజ్యాంగాన్ని ప్రధాని నరేంద్ర మోడీ అవమానిస్తున్నారని ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. పార్లమెంట్ ఓపెనింగ్‌కు రాష్ట్రపతిని పిలవకపోవడం దారుణమని మండిపడ్డారు. పార్లమెంట్ శంకుస్థాపన టైంలో దళిత రాష్ట్రపతిని, ఇప్పుడు ఓపెనింగ్‌కు గిరిజన రాష్ట్రపతిని ఆహ్వానించకుండా అవమానించారన్నారు. పార్లమెంట్ ప్రారంభోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ ఎంపీలమంతా బహిష్కరిస్తున్నామన్నారు.

లక్ష కోట్ల ఆస్తిని 7 వేల కోట్లకే
అమ్మేశారు

- ఓఆర్ఆర్ టెండర్ స్కామ్.. లిక్కర్ స్కామ్ కంటే వెయ్యి రెట్లు పెద్దది: రేవంత్
- లబ్ధిదారులు కేసీఆర్, కేటీఆర్.. సూత్రధారులు సోమేశ్, అర్వింద్ కుమార్
- ఐఆర్బీ సంస్థ 25% అమౌంట్ కట్టిందా అని నిలదీత

హైదరాబాద్, వెలుగు:

ఓఆర్ఆర్ టెండర్లలో కల్వకుంట్ల కుటుంబం దోపిడీకి పాల్పడిందని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. మంత్రి కేటీఆర్ ధన దాహానికి ఓఆర్ఆర్‌ను బలి చేశారని కామెంట్ చేశారు. శుక్రవారం గాంధీభవన్‌లో రేవంత్ మీడియాతో మాట్లాడారు. ''ఢిల్లీ లిక్కర్ పాలసీలో మొదట కఠిన నిబంధనలు పెట్టారు. కవిత వెళ్లి లాబీయింగ్ చేసి సౌత్ గ్రూప్‌కు అనుకూలంగా పాలసీలో నిబంధనలు మార్చారు" అని ఆయన చెప్పారు. ''ఓఆర్ఆర్ టెండర్ల స్కామ్.. లిక్కర్ స్కామ్ కంటే వెయ్యి రెట్లు పెద్దది. రూ.లక్ష కోట్ల విలువైన ఓఆర్ఆర్‌ను రూ.7,300 కోట్లకే తెగనమ్మేశారు. ఈ దోపిడీలో కేసీఆర్, కేటీఆర్ లబ్ధిదారులైతే అధికారులు సోమేశ్‌కుమార్, అర్వింద్ కుమార్ సూత్రధారులు, పాత్రధారులు" అని ఆరోపించారు.



నెల రోజుల గడువు ముగిసింది..

''నాకున్న సమాచారం మేరకు టెండర్ దక్కించుకున్న సంస్థ.. టెండర్ మొత్తం విలువలో 10 శాతం 30 రోజుల్లోగా, మిగతా మొత్తం 120 రోజుల్లోగా చెల్లించాల్సి ఉంటుందని చెప్పాను" అని రేవంత్ గుర్తు చేశారు. కానీ, కన్సెషన్ ఆఫ్ అగ్రిమెంట్ ప్రకారమైతే 25% మొత్తాన్ని 30 రోజుల్లోగా కట్టాలని, మిగతా 75% 120 రోజుల్లోపు చెల్లించాలని చెప్పారు. ఇది నిజమా? కాదా? సోమేశ్‌కుమార్, అర్వింద్ కుమార్ చెప్పాలన్నారు. ''ఓఆర్ఆర్ టెండర్‌కు సంబంధించి ఏప్రిల్ 27న అగ్రిమెంట్ జరిగింది. 30 రోజుల్లో 25% అమౌంట్ కట్టాలన్న నిబంధన మేరకు శుక్రవారంతో ఆ గడువు ముగిసింది. అంటే మొత్తం టెండర్ అమౌంట్‌లో రూ.1,800 కోట్లు ప్రభుత్వానికి ఐఆర్బీ సంస్థ చెల్లించాల్సి ఉంది. ఇప్పటి దాకా ఆ సంస్థ డబ్బులు కట్టిందో? లేదో? తెలియదు. ఒకవేళ చెల్లించకుంటే రూల్స్ ఉల్లంఘించినందుకు ఆ సంస్థకు అప్పగించిన టెండర్ రద్దు చేయాలి" అని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే..

బీఆర్ఎస్, బీజేపీ ఒక్క తాను ముక్కలేనని రేవంత్ ఆరోపించారు. రాష్ట్రంలో బీజేపీకి మూడో స్థానమేనని ఆ పార్టీ జాతీయ నాయకుడే చెప్పారన్నారు. 40 నియోజకవర్గాల్లో బీజేపీకి అభ్యర్థులే లేరని తెలిపారు. ''కాంగ్రెస్ నేతలు కొందరు ఆవేశంతో బీజేపీలో చేరారు. బీజేపీ అసలు రంగు బయటపడటంతో నిజం తెలుసుకున్నారు. బీజేపీలో ఉక్కిరిబిక్కిరవుతున్న ఆ నేతలంతా మాతో కలిసి రావాలి" అని పిలుపునిచ్చారు.

ఏ హామీలు అమలు చేశారు?

ఏ హామీలు అమలు చేశారని, ప్రజలకు ఏం నమ్మకం కలిగించారని బీఆర్ఎస్ పాలనను మంత్రి హరీశ్‌రావు సమర్థించుకుంటారని రేవంత్ ప్రశ్నించారు. ''దళితులకు మూడెకరాలు ఇవ్వనందుకు.. టీఎస్‌పీఎస్సీ పేపర్ల లీకేజీని అడ్డుకోలేనందుకు.. ఉద్యోగాలు భర్తీ చేయనందుకు.. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయనందుకు.. మీ పాలనను సమర్థించుకుంటారా?" అని ప్రశ్నించారు. ''నేను స్వాతిముత్యం, మా మామ ఆణిముత్యం అని హరీశ్ రావు అనుకుంటే సరిపోదు. హరీశ్ పొదుగుంటే సరిపోదు. మెదడు కూడా ఉండాలి" అని విమర్శించారు.

111 జీవో రద్దుపై పీసీసీ నిజనిర్ధారణ కమిటీ

- చైర్మన్‌గా కోదండ రెడ్డి నియామకం

హైదరాబాద్, వెలుగు : జీవో 111 రద్దుపై పీసీసీ నిజనిర్ధారణ కమిటీని ఏర్పాటు చేసింది. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సూచనల మేరకు పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ శుక్రవారం కమిటీని వేశారు. కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండ రెడ్డిని చైర్మన్‌గా నియమించారు. సభ్యులుగా మాజీ మంత్రి గడ్డం ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి, రంగారెడ్డి డీసీసీ ప్రెసిడెంట్ చల్లా నర్సింహారెడ్డి, పీసీసీ జనరల్ సెక్రటరీ జ్ఞానేశ్వర్, ఆర్థిక వేత్త లుబ్నా సార్వత్, సేవ్‌అర్బన్ లేక్స్ (సోల్) ఫౌండర్ కన్వీనర్ జస్వీన్ జైరథ్‌లను నియమించారు. కాగా, ఈ కమిటీ శుక్రవారం గాంధీ భవన్‌లో తొలి సమావేశాన్ని నిర్వహించింది. 111 జీవోను ఎత్తేయడం వల్ల జంట జలాశయాలకు నష్టం జరుగుతుందని కోదండ రెడ్డి అన్నారు. పర్యావరణ వేత్తలు, అన్ని వర్గాల వారితో సమావేశమై లోతుగా అధ్యయనం చేస్తామని, సమగ్ర నివేదిక ఇస్తామని పేర్కొన్నారు.

మండలానికో ఎంఈవో ఆఫీస్
ఎందుకు పెట్టలే?

- కేసీఆర్‌ను ప్రశ్నించిన ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి



హైదరాబాద్, వెలుగు : మండలానికో పోలీస్ స్టేషన్, ఎమ్మార్వో ఆఫీస్ ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్.. ఎంఈవో ఆఫీస్ ఎందుకు పెట్టడం లేదని బీజేపీ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా కేవలం 18 మంది ఎంఈవోలు మాత్రమే రెగ్యులర్ పనిచేస్తున్నారన్నారు. మిగిలిన మండలాలకు హెచ్ఎంలను ఇన్‌చార్జ్‌లుగా పెట్టారని వివరించారు. శుక్రవారం హైదరాబాద్‌లో తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హన్మంతరావు, నవాత్ సురేశ్‌తో కలిసి ఏవీఎన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. స్కూల్ నుంచి యూనివర్సిటీల్లో పనిచేసే ఏ ఉద్యోగి కూడా సంతోషంగా లేరన్నారు. ఒకప్పుడు ఒకటో తేదీన జీతం పచ్చేదని, కానీ ఇప్పుడు ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. ఈఎంఐ చెల్లింపుల్లో టీచర్లు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారన్నారు. ఈపీఎఫ్ డబ్బులు కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు. పీఆర్సీ, డీఏ బకాయిలు, మెడికల్ బిల్స్, సప్లిమెంటరీ వేతనాలకు ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ఆమోదం తెలిపినా ప్రభుత్వం రిలీజ్ చేయడం లేదన్నారు. ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని టీచర్లకు బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ నిర్వహించాలని కోరారు.

..రేవంత్‌కు నోటీసులు

(మూడోపేజీ తరువాయి)

న్యాయపరంగా ముందుకెళ్తామని తెలిపింది. కాగా, హెచ్ఎండీఏ నోటీసులపై రేవంత్ ఘాటుగా స్పందించారు. దీనిపై కోర్టుకు వెళ్తానని చెప్పారు. క్రిమినల్ ప్రొసీజర్ ద్వారా కోర్టులో తేల్చుకుంటానని తెలిపారు. ఇది తనకే మంచి అవకాశమని, టెండర్‌ను రద్దు చేసేందుకు ఇదొక చాన్స్ అని పేర్కొన్నారు.

అలాంటి నిబంధనలేం లేవ్..

టెండర్ దక్కించుకున్న ఐఆర్బీ సంస్థ 10% అమౌంట్ కట్టాల్సి ఉందని రేవంత్ పేర్కొనగా.. టెండర్ అగ్రిమెంట్‌లో అలాంటి నిబంధన లేదని లీగల్ నోటీసుల్లో హెచ్ఎండీఏ స్పష్టం చేసింది. 120 రోజుల్లో మొత్తం అమౌంట్ కట్టాలని ఉందని తెలిపింది. రాజకీయ ప్రయోజనాల కోసం రేవంత్ నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని వివరించింది.

అవసరాలకు తగ్గట్టే అధికారుల బదిలీ..

స్వప్రయోజనాల కోసమే రిటైర్డ్ అధికారి బీఎల్ఎన్ రెడ్డిని హెచ్‌జీసీఎల్ ఎండీగా నియమించారంటూ రేవంత్ అర్థం లేని ఆరోపణలు చేశారని హెచ్ఎండీఏ నోటీసుల్లో పేర్కొంది. కార్యకలాపాల్లో భాగంగా అవసరాలకు తగినట్టు అధికారులను ట్రాన్స్‌ఫర్ చేస్తుంటామని వెల్లడించింది. ''ఐఆర్బీ దేశంలోనే పేరున్న సంస్థ. కానీ దానిపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారు. అదొక షెల్ కంపెనీ అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వం తెచ్చిన ఒత్తిడితోనే లక్ష కోట్ల ఆస్తిని ఐఆర్బీకి అమ్ముకున్నారన్న ఆరోపణల్లో నిజం లేదు. టోల్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ పద్ధతిలోనే టెండర్ ఇచ్చాం. కేవలం ఆపరేషన్, మెయింటెనెన్స్ కోసమే ఓఆర్ఆర్‌ను లీజుకు ఇచ్చాం. ఎన్నో అంశాలను పరిగణనలోకి తీసుకున్నాకే ఐఆర్బీ సంస్థకు టెండర్ ఇచ్చాం" అని హెచ్ఎండీఏ నోటీసుల్లో తెలిపింది.

విశాఖ ఇండస్ట్రీస్ లిమిటెడ్

CIN : L52520TG1981PLC003072

నమోదిత కార్యాలయం: సర్వే నం.315, ఎలుమల గ్రామం, ఆర్.సి.పురం మండలం, సంగారెడ్డి జిల్లా-502032, తెలంగాణ.
కార్పొరేట్ కార్యాలయం: విజాక టవర్స్, 1-8-303/69/3, ఎస్.పి.రోడ్, సికింద్రాబాద్-500003, తెలంగాణ.
ఇ-మెయిల్ ఐడీ: investor.relations@visaka.in, వెబ్‌సైట్: www.visaka.co

IEPF అథారిటీకి షేర్లు బదిలీ చేయుట కొరకు కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 124(6) క్రింద షేర్‌హోల్డర్లకు నోటీసు

క